


# నవభూమి

జిల్లా అనుబంధం

20 మే,2025 మంగళవారం పేజిలు:7

www.epaper.navabhoomi.in


# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 19:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి



రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరస్తుడు అరెస్టు

**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 19:** ఆన్ లైన్ బెట్టింగ్ కి అలవాటు పడి, ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి వద్ద కేర్ టేకర్ గా ఉద్యోగంలో చేరి అతనికే తెలియకుండా అతని అకౌంట్ నుండి సుమారు 11.49 లక్షలు బెట్టింగ్ కు పాల్పడిన వ్యక్తిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ డి.ఎస్.పి ఫణి%శీ%దర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా మధిర మండలంలోని నిదానపురం గ్రామానికి చెందిన యువకుడు గుండా వెంకటేశ్వరరెడ్డి ఖమ్మంలోని ఖమ్మం హెూమ్ కేర్ సర్వీస్ లో కేర్ టెకర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి గత కొన్ని సంవత్సరాలుగా ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడే వాడు. ఇందులో భాగంగా మార్చిలో ఖమ్మంకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి గాదె కేశవరావు దగ్గర కేర్ టేకర్గా ఉద్యగంలో చేరాడు. ఆన్ లైన్ బెట్టింగ్ కు వ్యసనపరుడైన వెంకటేశ్వర్ రెడ్డి అతని యజమాని దగ్గర కేర్ టేకర్ గా ఉంటూనే అతనికి తెలియకుండా అతని ఫోన్ లోని గూగుల్ ఫే ద్వారా బెట్టింగ్ ఆప్ లలోకి డబ్బులు డిపాజిట్ చేసి, బెట్టింగ్ కు పాల్పడేవాడు. ఈ విధంగా మార్చిలో సుమారు రెండువారాలు వరుసగా సుమారు 11.49 లక్షల డిపాజిట్ చేసి బెట్టింగ్ ఆడాడు. ఎవరికి అనుమానం రాకుండా ఎప్పటికప్పుడు గూగుల్ ఫే హిస్టరిని, జి మేయిల్ హిస్టరిని డెలీట్ చేసేవాడు. సదరు యజమాని కేశవరావుకు అనుమానం వచ్చి కేర్ టేకర్ ను నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాల్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు సదరు కేర్ టేకర్ ను తమదైన శైలిలో విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకొవడంతో నిందితుడుని అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్ట్ లో హాజరు పరిచినట్లు సైబర్ క్రైమ్ డిఎస్పి ఫణిందర్ సోమవారం మీడియాకు తెలిపారు. ఈ కేసు విచారణలో కీలకంగా వ్యవహరించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ ఫణిందర్, ఎస్సైలు రంజిత్ కుమార్, విజయ్ కుమార్, సైబర్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు



# బాధ్యతలు గుర్తెరిగి విధులను నిర్వర్తించాలి

- ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం మే 19 నవభూమి జిల్లా బ్యూరో:** మనం పనిచేసే చోట మన బాధ్యతను గుర్తెరిగి విధులను నిర్వర్తిస్తే మనకు ఆత్మ సంతృప్తి తో పాటు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఈ ఎస్. శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగూడెం ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ (ఏటిఓ) గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన టి. నాగమణి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) గా పదోన్నతిపై ఇరిగేషన్ సబ్ డివిజన్ -2 పాల్వంచ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో సోమవారం నాగమణి ని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయంలో



ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఈ కె.మహేశ్వరరావు, డీఈ ఎస్ కె ఇస్మాయిల్, కళావతి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) లు ఎం. నిరోషా, తుమ్మలపల్లి మహతి ప్రియ, ఆర్. పూజిత, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

# వర్షం మిగిల్చిన విషాదం

**ఉమ్మడి ఖమ్మం జిల్లా-నవభూమిబ్యూరో**

: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం కురిసిన వర్షం విషాదాన్ని మిగిల్చింది. స్వల్పంగా ఆస్తి నష్టం సంభవించింది. ఈ వర్షం కారణంగా పడిన పిడుగుల వల్ల ఇల్లెందులో ఒకరు మృతి చెందారు. కారేపల్లిలో 20 మూగ జీవాలు మృత్యువాతపడ్డాయి. అలాగే, ఇల్లెందులో ఒకరు, కారేపల్లిలో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. వర్షం, గాలిదుమారం కారణంగా తెగిపడిన విద్యుత్ వైరు తగిలి చంద్రుగొండలో మూడు పశువులు మృతి చెందాయి. ఇక చుంచుపల్లి, ములకలపల్లి మండలాల్లో కురిసిన వర్షం వల్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం పాక్షికంగా తడిసింది. వర్షం మొదలుకాగానే రైతులందరూ పరుగు పరుగున వెళ్లి ధాన్యం రాసులపై టార్పాలిన్లు కప్పి పంటను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారు.

ఇల్లెందు మండలం కట్టుగూడెం గ్రామానికి చెందిన పరిటాల పుల్లయ్య(45) సోమవారం తన పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటున్న క్రమంలో వర్షం మొదలైంది. దీంతో చెట్టు పక్కన ఆగాడు. ఇంతలో ఆ సమీపంలోనే పిడుగుపడి పుల్లయ్య అక్కడికక్కడే మృతిచెందారు. ఈ భీకర శబ్దానికి.. అతడి పక్కనే ఉన్న అతడి సోదరుడు పరిటాల వెంకన్న సొమ్మసిల్లి పడిపోయాడు. స్థానికులు గుర్తించి వెంకన్నను ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. పుల్లయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కారేపల్లి మండలం పాటిమీదిగుంపు సమీపంలో సోమవారం సాయంత్రం పిడుగుపడింది. దీంతో అక్కడే ఉన్న సుమారు 20 మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. బాజుమల్లాయిగూడేనికి చెందిన మద్దెల లక్ష్మయ్య-లక్ష్మి దంపతులు తమ గొర్రెలు, మేకలను మేత కోసం పాటిమీదిగుంపు సమీపంలోకి తోలుకెళ్లారు. సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వస్తుండడంతో అక్కడే ఉన్న చెట్టు కిందకు జీవాలను తోలారు. వారు కూడా అదే చెట్టు కింద ఉన్నారు.

ఈ క్రమంలో ఆ చెట్టుకు అతి సమీపంలో పిడుగు పడింది. దీంతో చెట్టు కింద ఉన్న 17 మేకలు, 4 గొర్రెలు, ఒక పెంపుడు కుక మృతిచెందాయి. ఆ పిడుగు ధాటికి మద్దెల లక్ష్మి స్పృహతప్పి పడిపోయింది. లక్ష్మయ్య తీవ్రంగా గాయపడ్డాడు. చుట్టుపకల పొలాల వారు వచ్చి గమనించి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి చేరుకొని లక్ష్మి-లక్ష్మయ్య దంపతులను ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

చుంచుపల్లి, ములకలపల్లి మండలాల్లో సోమవారం వర్షం కురిసింది. ఉదయం వేళ కాస్త పొడి వాతావరణం ఉండడంతో రైతులందరూ తమ ధాన్యాన్ని కల్లాల్లోనూ, కొనుగోలు కేంద్రాల్లోనూ ఆరబోశారు. మధ్యాహ్నం తరువాత వాతావరణం ఒక్కసారిగా చల్లబడి వర్షం మొదలైంది. దీంతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు ఉరుకులు పరుగులు పెట్టాల్సి వచ్చింది. పరుగుపరుగున వెళ్లి ధాన్యపు రాసులపై టార్పాలిన్లు కప్పినప్పటికీ కొద్దిమేర ధాన్యం తడిసింది. చుంచుపల్లిలో 20 రోజులుగా కొనుగోలు కేంద్రంలోనే ఉండడం వల్లనే, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్లనే తమ ధాన్యం తడిసిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రుగొండ మండలం గానుగపాడు వాసి యెన్నం వెంకన్నకు చెందిన రెండు పాడి గేదెలు, సత్యనారాయణపురం వాసి భాగ్యరాజుకు చెందిన ఓ దుక్కిటెద్దు ఆదివారం మేతకు వెళ్లి తిరిగి రాలేదు.

## యాదగిరి గుట్టలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ రజతోత్సవం



**భద్రాచలం మే 19 నవభూమి ప్రతినిధి:** వాసవి క్లబ్ 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్స్ అధ్యక్షులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అట్టి భాగ్యం వాసవి క్లబ్ భద్రాచలంను వరించింది. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొని సన్మానం స్వీకరించిన వారు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభతాజా మాజీ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్,పూర్వపు అధ్యక్షులు ఉడత నగేష్ కుమార్, నడిపల్లి వెంకటేశ్వరరావు, రేపాకరామారావు తదితరులకు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మరియు కోశాధికారులు ఇరుకుళ్ల రామకృష్ణ, గార్లపాటి శ్రీనివాసులు, శ్రీమతి సుజాత రమేశబాబు, ప్రోగ్రాం చైర్మన్ సింగిరికొండ రవీందర్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది

## మున్సిపల్ కార్మికుడు హరి కుమారుడు సోమశేఖర్ మృతిపై విచారణ జరపాలి

### సోమశేఖర్ మృతిపట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపం





**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపల్ శాఖలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మేడి హరి కుమారుడు మేడి సోమశేఖర్ (15) అనుమానాస్పద మృతిపై న్యాయ విచారణ జరిపించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంబంధిత పోలీస్ శాఖా అధికారులను కోరారు. సోమశేఖర్ మృతదేహాన్ని సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో సందర్శించి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ సోమశేఖర్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ అనుమానాలను నివృత్తి చేయాలనీ, న్యాయ విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలనీ కోరారు. తల్లిదండ్రులకు కడుపాకోత తీర్చలేనిదని, తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని కోరారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, బత్తుల నాగరాజు,నవీన్, సుధాకర్ తదితరులు వున్నారు

## సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా సుందరయ్య 40వ వర్ధంతి సభ

- సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనది
- సుందరయ్య స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేద్దాం



**భద్రాచలం మే 19 నవభూమి ప్రతినిధి:** రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలలో సుందరయ్య జీవితం ఆదర్శవంతమైందని ఆయన స్ఫూర్తితో పార్టీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు లు అన్నారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి లు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భూస్వాముల కుటుంబంలో జన్మించిన సుందరయ్య అణగారిన వర్గాల కోసం పరితపించారని అన్నారు. ప్రజా ప్రతినిధిగా పార్లమెంటులోనూ, శాసనసభలోనూ ప్రజా సమస్యలపై సమగ్రమైన విశ్లేషణతో ప్రసంగించే వారిని అన్నారు. సుందరయ్య నిజాయితీగా, నిరాడంబరంగా జీవించారని అన్నారు. సుందరయ్య చిన్ననాటి నుండే సామాజికంగా జరుగుతున్న వివక్షతను నిలదీశాడని అందుకోసమే తన పేరు చివరలో రెడ్డి అనే పదాన్ని తొలగించుకొని ముందుకు సాగారని అన్నారు. దేశంలో మొదటిసారిగా వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి కూలి దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించారని అన్నారు. ఆయన నిరంతర విద్యార్థిగా అనేక అంశాలపై అధ్యయనం చేసేవారని గుర్తు చేశారు. కామ్రేడ్ సుందరయ్య స్ఫూర్తితో భద్రాచలం పట్టణంలో నిర్మాణాత్మకమైన పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, ఉస్తేల జ్యోతి, అజయ్ కుమార్, కొలగాని రమేష్, ధనకొండ రాఘవయ్య, డి కనక శ్రీ, ప్రజానాట్యమండలి నాయకులు దేగల మాధవరావు, శాఖ కార్యదర్శులు సీత, గోవర్ధన ఝాన్సీ, సీనియర్ నాయకులు ముత్తయ్య మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** 2024-25 విద్య సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈసారి పరీక్షల్లో ఆదివారం కూడా పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం7635 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్ రవాణా సదుపాయం కల్పించాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారికి సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే విధంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయినుంచిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలియజేశారు. పరీక్షలు పూర్తైన తర్వాత జవాబు పత్రాల బండల్లను పోస్టల్ శాఖ వారు తమ ఆధీనంలోకి తీసుకుని ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా నిర్ణీత ప్రాంతాలకు జాగ్రత్తగా చేర్చాలని పోస్టల్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అందరు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి, మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీ. సీ. కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వేసవి దృశ్య విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి సిహెచ్ వెంకటేశ్వరరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డిప్యూటీ డిఎంహెచ్వో జయలక్ష్మి, పోలీస్ శాఖ నుండి ఎస్ బి ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్, ట్రాన్స్ కో, పోస్టల్ శాఖ ఏ ఎస్ పి చిన్న యాకయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి రమణారావు, వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీసు సిబ్బందికి సన్మానం

**జూలూరుపాడు, మే 19 (నవభూమి ప్రతినిధి)-** స్థానిక పోలీస్ స్టేషన్ లో సుదీర్ఘ కాలం సేవలందించి బదిలీ పై ఇతర ప్రాంతాలకు వెళుతున్న సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అజ్మీర బుచ్చయ్య నాయక్, మహిళ కానిస్టేబుళ్లు శైలజ,సౌజన్య లను ఎస్సై బాదావత్ రవి ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. బహుమతులు సైతం అందించారు.వారికి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదిగి క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది సూర్యం,సురేష్, రామకృష్ణ,తది తరులు పాల్గొన్నారు.



# చింతలచెరువు కట్ట ఆత్మలింగేశ్వర ఆలయంలో ఘనంగా జీర్ణోధ్ధరణ పూర్వక ప్రతిష్ఠామహోత్సవం

## మహాకుంభాభిషేక మహోత్సవం పూజలు





**పాల్వంచ టౌన్ మే 19 నవభూమి ప్రతినిధి:** పాత పాల్వంచ లోని చింతలచెరువు కట్ట పై వెలిసియున్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామివారి దేవాలయంలో జీర్ణోధ్ధరణ పూర్వక ప్రతిష్టా మహాకుంభాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన పూజల్లో స్థాపిత దేవత పూజలు, ప్రసాదన్యాసము, బ్రహ్మ శిలా సంస్కారం, రత్నన్యాసము, ధాతున్యాసము, బీజాన్యాసము, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన అర్చకులు సర్వదేవభట్ల జితేందర్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన పూజలు అనంతరం అన్న ప్రసాద వితరణ జరిపారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోతు కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పాటిమీది గుంపులో జీవాలపై పిడుగు



**కారేపల్లి, నవభూమి ,మే19 :** కారేపల్లి మండలం పాటిమీదిగుంపు సమీపంలో సోమవారం పిడుగుపడిరది. ఈ పిడుగుపాటుకు అక్కడి ఉన్న గొర్రెలు, మేకలు మృతి చెందగా గొర్రెల కాపరికి తీవ్రగాయాల్కె ఆసుపత్రిపాల్కెంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బాజుమల్లాయిగూడెంకు చెందిన మద్దెల లక్ష్మి తమ గొర్రెలు, మేకలను పాటిమీదిగుంపు సమీపంలో మేపటానికి వెల్లింది. సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావటంతో జీవాలు చెట్టు క్రిందకు చేరాయి. ఈక్రమంలో చెట్టు సమీపంలో పిడుగు పడటంతో చెట్టుక్రింద ఉన్న 17 మేకలు, 4 గొర్రెలు, ఒక కుక్క మృతి చెందాయి. గొర్రెల కాపరైన మద్దెల లక్ష్మి స్పృహ తప్పి పడిపోయింది. చుట్టుపక్కల వారు చూచి గ్రామస్తులకు కబురు చేయగా వారు వచ్చి లక్ష్మిని ఖమ్మం అసుపత్రికి తరలించారు. పిడుగు పాటుతో సుమారు రూ.2లక్షల జీవాలు మృతి చెందాయని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు

# ఘనంగా అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం

■ కేక్ కట్ చేసిన ఐటిడి ఏపీఓ డి రాహుల్






**భద్రాచలం మే 19 నవభూమి ప్రతినిధి:** గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతిక సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ట్రైబల్ మ్యూజియంలో పాతతరం అన్ని వస్తువులను సేకరించి మ్యూజియమును ప్రారంభించడం జరిగిందని సందర్శకుల నుండి మంచి స్పందన రావడంతో సంతోషంగా ఉందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఆదివారం నాడు రాత్రి ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దంపతులు మరియు యూనిట్ అధికారులు, సందర్శకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసి, మ్యూజియం సందర్శనకు వచ్చిన చిన్నపిల్లలు మరియు పెద్దల యొక్క మ్యూజియంలో పొందుపరిచిన గిరిజన కల్చర్ యొక్క కళాఖండాలను వారి మనసులోని మనోభావాలను అడిగి తెలుసుకున్న, అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల యొక్క జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు రాబోయే తరాలకు గుర్తు చేసే విధంగా ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేసి గత నెల ఏడో తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడ ఇటువంటి మ్యూజియంలు లేవని, పిల్లలనుంచి మొదలుకొని పెద్దల వరకు ఆటవిడుపుగా, ఆహ్లాదకరంగా ఉండడానికి పిల్లలకు క్రీడ పరికరాలు, యువకులకు బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్, వయసు పైబడిన వారికి జిమ్ పరికరాలతో పాటు మ్యూజియంలో పాత తరం గిరిజనులు వాడిన పరికరాలు పాత ఇండ్లు, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయం చేసే పద్ధతి, గిరిజనుల పూజా విధానాలకు సంబంధించిన అన్ని కళాకృతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు మ్యూజియం సందర్శనకు పర్యాటకులు, దేవస్థానమునకు వచ్చే భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పిల్లలతో కలుపుకొని వెయ్యి మందికి పైగానే సందర్శిస్తున్నారని, సందర్శకుల ఉత్సాహాన్ని వారి యొక్క అభిమానాన్ని గిరిజనుల కల్చర్ల పట్ల చూపుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని, ఈ యొక్క మ్యూజియమును మరింత అభివృద్ధి చేయడానికి 15 రోజులలో ప్రత్యేకంగా కల్చరల్ ప్రోగ్రాములు, మ్యాజిక్ షోలు, మిమిక్రీ ప్రోగ్రాములు, ఆట,పాటల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గిరిజన మ్యూజియంలోని పాత తరం కళాఖండాలు తిలకించడమే కాక ఎటువంటి కల్తీ లేని గిరిజన వంటకాలు తయారు చేసి సందర్శకులకు సరసమైన ధరలకు అందించడానికి ఐదు ప్రత్యేకమైన గిరిజన స్టాల్స్ ఏర్పాటు చేశామని, పర్యాటకులు సందర్శకులు ఆ గిరిజన వంటకాలు కూడా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఆస్వాదిస్తున్నారని, ఈ మ్యూజియం ఏర్పాటు చేసినందుకు ఒక ఐదు ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించామని సంతృప్తి మాకు కలిగిందని, జిల్లాలోని ప్రజలు మరలా మరలా వచ్చి ఈ మ్యూజియంను కనులారా తిలకించి, మ్యూజియం మరింత అభివృద్ధికి ఆదరణ ఇస్తున్న ప్రజలకు అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా మరి ఒకసారి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను పర్యాటకుల సమక్షంలో ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ భాస్కరన్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ సిబ్బంది రాందాస్, మాధవి, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ఐటీడీఏ సిబ్బంది మరియు మ్యూజియం తిలకించడానికి వచ్చిన పర్యాటకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- ■ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి: సిపిఎం
- ■ కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి
- ■ సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**సత్తుపల్లి, నవభూమి, మే 19 :** రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం రావి వీర వెంకయ్య భవన్ లో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఇందిరమ్మ ఇల్ల పథకంలో అసలైన లబ్ధిదారులకు న్యాయం జరిగే విధంగా ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోబడకుండా అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ కు ఇప్పటికే దరఖాస్తులు తీసుకునే ప్రక్రియ పూర్తి చేసిన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ ప్రమేయం ఉండరాదన్నారు. అర్హులైన నిరుద్యోగులను గుర్తించి తక్షణమే వారికి రుణ సౌకర్యం అందే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందన్నారు. ఆరు గారెంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు . మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ 2500, రూ 2000 రూపాయలు పెన్షన్ను రూ. 4000 ఇస్తామని అమలు చేయడం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ, రైతుబంధు, వ్యవసాయ కూలీలకు ప్రతి సంవత్సరం రూ. 12000 రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీ మరిచారన్నారు. వీటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నెరవేర్చని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు , జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, సిపిఎం తల్లాడ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, సిపిఎం నాయకులు తన్నీరు కృష్ణార్జునరావ్, మరియు తదితరులు పాల్గొన్నారు

## పాత సూరారంలో ఘనంగా దేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**పాల్వంచ టౌన్ మే 19 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధి పాత సూరారం లోని కోయ గుంపులో ఘనంగా శ్రీ శీతల పరమేశ్వరి నాభి శిలా (బొడ్రాయి), ముత్యాలమ్మ, పోతురాజు, మరియు తత్ పరివార దేవతామూర్తుల ప్రానః మరియు విగ్రహాప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. సోమవారం తుంగారం సిద్ధాంతి బ్రహ్మశ్రీ వేల్పుల వీరస్వామి శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు పూజలు నిర్వహిస్తున్నారు.ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మెస్సు రాములు, కొర్సా వీరభద్రం, మెస్సు రాము, మెస్సు పద్మారావు, తోలెం బాబురావు, పోడియం సత్యం, నక్కరబోయిన సైదులు, బోళ్ల కృష్ణ, పులిగుజ్జు సీతారాములు, పులిగుజ్జు రాము, గలిగే మహేంద్ర, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ముత్తయ్య



**టేకులపల్లి మే 19 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండల తహసిల్దారుగా పి ముత్తయ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన నాగ భవాని బదిలీపై వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాగభవాని టేకులపల్లి తాసిల్దారుగా బదిలీపై రావడం జరిగింది. కాగా ముత్తయ్య ఇదే తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు. నాగభవాని వెళ్లడంతో ఖాళీ అయిన స్థానంలో నాయబ్ తహసిల్దార్ ముత్తయ్య, తాసిల్దార్ పదవి బాధ్యతలు చేపట్టారు

## పాల్వంచ నూతన తహసీల్దార్‌ను కలిసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ టౌన్ మే 19 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండల నూతన తహసిల్దారు గా బాధ్యతలు చేపట్టిన దారా ప్రసాద్ ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ను కలిసిన కొత్వాల వివిధ రెవెన్యూ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం

- శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ ప్రైజెస్‌కు రూ.3 కోట్ల పైగా ఆస్తి నష్టం
- సంఘటనా స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం, డిఎస్పీ చంద్రభాను
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నిర్ధారించిన విద్యుత్ అధికారులు

**ఇల్లెందు మే 19 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్ సమీపంలో గల శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ప్రైజెస్ (ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్) లో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మోతిలాల్ హాస్పిటల్ ప్రక్కన ఉన్న ఈ షాప్‌లో రాత్రి సుమారు 12 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. ఈ షాప్ స్థానిక ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు కు చెందినది. కాగా ప్రమాద సమయంలో దాదాపు రూ.2.70 కోట్ల విలువైన ఫెర్టిలైజర్లు, పెస్టిసైడ్స్ షాప్‌లో ఉన్నట్లు యజమాని పేర్కొన్నారు. మంటల్లో సుమారు 85% సరుకు పూర్తిగా దగ్ధమైంది. మిగిలిన 10-15% సరుకు కూడా ప్రాంగణం తక్కువగా ఉండటంతో వెనుకభాగంలో నిల్వచేసిన సరుకు సైతం దగ్ధమైనట్లు బాధితుడు వాపోయాడు. స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా హుటాహుటిన స్పందించి మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే భారీగా అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో ఫెర్టిలైజర్ పెస్టిసైడ్స్ మందులు అప్పటికే పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితుడు నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంటర్ప్రైజెస్ యజమానిని, సంఘటన స్థలాన్ని స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టిబాబు సందర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ ఘటనపై ఇల్లందు డిఎస్పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ తన బృందంతో దుకాణంను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా షార్ట్ సర్క్యూట్ జరిగినట్లుగా ధ్రువీకరించారు. అగ్ని ప్రమాదంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని బాధితుడు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు వేడుకున్నారు. వరుసగా వచ్చిన ఈ ఘోర అగ్నిప్రమాదం స్థానిక వ్యాపార వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. వస్తున్నది ఆరుగాలం కావడంతో ఆ వ్యాపారి భారీగా ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ నిల్వ చేశారు.. శ్రీ ఆదిత్య సాయి షాప్ యజమానిని మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, కోశాధికారి జహీరా అహ్మద్, ఆర్యవైశ్య పట్టణ, మండల నాయకులు, పట్టణ ప్రముఖులు దమ్మాలపాటి ప్రసాద్, గడపర్తి శ్రీనివాస్ సందర్శించి నాగేశ్వరావు కు ధైర్యం చెప్పారు. పొద్దుటూరు నాగేశ్వరరావు ఇల్లందు ప్రాంత ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ వ్యాపార వర్గాల అధ్యక్షుడు కావడంతో ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ బాధ్యులు కూడా సందర్శించి నాగేశ్వరావు ని పలకరించారు.









# ముర్రేడు వాగులో ఈతకు వెళ్లిన బాలుడి మృతి

- మునిగి మృతి చెందాడా? విద్యుత్ షాక్ కారణమా?



**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** ముర్రేడు వాగులో మునిగి బాలుడు మృతి. ముర్రేడు వాగుకు స్నేహితులతో కలసి ఈతకు వెళ్లిన 15 ఏళ్ల బాలుడు విగతజీవిగా ఇంటికి చేరిన సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ లో సోమవారం చోటు చేసుకుంది. లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి కథనం ప్రకారం
కొత్తగూడెం పట్టణం న్యూ గొల్లగూడెంలో నివాసం ఉండే మున్సిపల్ కార్మికుడు మేడిహరి కుమారుడు మేడి సోమశేఖర్ (15) సోమవారం ఉదయం స్నేహితులతో కలిసి లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్ నగర్ పరిధిలోని ముర్రేడువాగులో ఈతకు సమయంలో వెళ్ళాడు. అతను మృతి చెందినట్లు బంధువుల ద్వారా తండ్రి హరి కి సమాచారం అందింది. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గాయాలకు కారణం ఏమిటి? కాగా మృతుడు సోమశేఖర్ కాళ్లు చేతుల పై కాలిన గాయాలు లాగా కనిపిస్తున్నాయి. నీటిలో మృతదేహం ఎక్కువసేపు కూడా లేదు. సోమశేఖర్ అసలు నీటిలో మునగడం వల్ల మృత్యువాత పడ్డాడా?లేదా అక్కడ ఏదైనా విధ్యుత్ షాక్ కు గురయ్యాడా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.



వ్యవసాయ మోటార్కు సంబంధించిన విద్యుత్ వైర్ అక్కడ ఏమైనా ఉందా? దాని వల్ల మృతి చెందాడ అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈత కొట్టె దగ్గర అక్కడ గొయ్యి కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఈ గాయాల పై అనుమానం వ్యక్తం అవుతుంది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి పూర్తిస్థాయిల విచారణ చేస్తే నిజానిజాలు బయటికి వచ్చే అవకాశం ఉంది.మొత్తం ఆరుగురు కలసి ఈతకు వెళ్లారని, ఉదయం 9.30 కు సోమశేఖర్ ఇంటినుండి వెళ్లినట్టు అతని తల్లీ తండ్రులు చెప్పారు.. తండ్రి కొత్తగూడెం మున్సిపాలిటీలో ట్రాక్టర్ డ్రైవర్ గా, తల్లీ ఆశ వర్కర్ గా పని చేస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే కొందరు సోమశేఖర్ మృతదేహాన్ని బయటకు తీశారు. ఈత ప్రదేశం దగ్గర ఓ వృద్ధురాలు బట్టలు ఉతుకుతుండగా ఆమె బుకెట్ కొట్టుకుని పోతుండగా అది తెచ్చేందుకు సోమశేఖర్ వెళ్లి మృత్యువాత పడ్డాడు. కాగా శనివారం కూడా ఈత కు వెళ్లారని అక్కడున్న కొందరు వెళ్లగొట్టారని తెలిసింది. సోమశేఖర్ కు ఒక అక్క ఉంది. చేతికి అంది వస్తున్న కొడుకు మృతితో కుటుంబం విషాదం లో మునిగిపోయింది. అతని వెంట ఈతకు వెళ్లిన స్నేహితులు మృతి చెందిన సోమశేఖర్ మృతుని వద్ద రోదిస్తున్న తీరు అందర్నీ కలచి వేస్తోంది

# పిడుగుపాటుకు రైతు పరిటాల పుల్లయ్య మృతి

- ఇల్లెందు మండలం కట్టుగూడెంలో విషాదం
- సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య









**ఇల్లెందు మే 19 నవభూమి ప్రతినిధి:** పిడుగుపాటు ఆ వ్యవసాయ కుటుంబంలో విషాదాన్ని మిగిల్చింది. సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో వ్యవసాయ చేల వద్ద ఉండగా తల దాచుకోవడానికి చెట్టుక్రిందకు వెళ్ళి పిడుగుపాటుకు గురై ఇల్లెందు మండలం రేపల్లెవాడ గ్రామ పంచాయతీ కట్టుగూడెం గ్రామానికి చెందిన పరిటాల పుల్లయ్య యాదవ్ (45) మరణించారు. అతని తమ్ముడు వెంకటేశ్వర్లు గాయాలకు గురి కాగా ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరణించిన పుల్లయ్య కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలో కష్ట జీవులుగా పేరున్న ఈ కుటుంబం తమ పని ఏదో తాము చేసుకుంటూ జీవిస్తారనే మంచి కుటుంబంగా పేరుంది. పుల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే ఉమ్మడి చల్లసముద్రం గ్రామ పంచాయతీ ప్రజలతో పాటు తమ బంధు వర్గం అధికంగా ఉన్న సమీపంలోని మాధారం గ్రామం నుండి కూడా అనేక మంది తరలివచ్చి పుల్లయ్య ను కడసారి చూసి నివాళులు అర్పించారు. విషయం తెలిసిన వెంటనే ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లెందు డిఎస్పీ చంద్రభాను లు కట్టుగూడెం గ్రామానికి వచ్చి పిడుగుపాటుకు గురై మరణించిన పుల్లయ్య పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బోరున విలపిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. రేపల్లెవాడ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ పోటు రవి, ఇల్లెందు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం, విశ్వశాంతి విద్యాలయం ముకుందాపురం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, రేపల్లెవాడ గ్రామ పంచాయతీ గుమస్తా ఆర్ మోహన్ రావు, పెద్ద ఎత్తున యాదవ కుటుంబ సభ్యులు, తదితరులు తరలివచ్చి పుల్లయ్య యాదవ్ కు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు

## గార్లలో ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు




**గార్ల, నవభూమి,మే 19:** దివంగత స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గార్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని సుందరయ్య వద్ద నివాళు లర్పించిన అనంతరం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సైదులు, వెంకటేశ్వర్లు, నాగమణి, ఉపేందర్ రెడ్డి, లోకేశ్వరరావు, రామకృష్ణ, మౌలానా, లల్లూ, వీరభద్రం, మల్లయ్య, ప్రవీణ్, ఇస్తారి, నాగరాజు, పాల్గొన్నారు

## మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం సరికాదు




**గార్ల, నవభూమి,మే 19:** మున్నేరు నీటిని పాలేరు కు తరలించడాని ప్రభుత్వం చేస్తున్న చర్యలను నిరసిస్తూ గోదావరి జల సాధన సమితి ఆధ్వర్యంలో పలు ప్రజాసంఘాలకు చెందిన కార్యకర్తలు సోమవారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నుద్దేశించి సమితి చైర్మన్ జంపాల విశ్వ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీటిని పాలేరుకు తరలించేందుకు విడుదల చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి. సక్రు, గౌని భద్రయ్య, జంపాల వెంకన్న, నాగరాజు, గిన్నారపు మురళి, శారద, అనసూర్య, భారతి, తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి గ్రామ పంచాయతీకి వెంటనే ప్రత్యేక అధికారిని నియమించాలి



**టేకులపల్లి మే 19 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించాలని టేకులపల్లి గ్రామ పంచాయతీ 1వ వార్డు తాజా మాజీ సభ్యులు, ప్రగతిశీల యువజన సంఘం ( పి. వై. యల్) తెలంగాణ రాష్ట్ర సహాయ నోముల భానుచందర్ సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా ఉన్న యంపిడిఓ రవీందర్ వ్యక్తిగత సెలవుల్లో వెళ్లారని, అప్పటి నుండి ప్రత్యేక అధికారి లేరు. సర్పంచ్ పదవి కాలం పూర్తి అవడం వల్ల ప్రత్యేక అధికారి పాలనను పెట్టారు. అప్పటి నుండి గ్రామ పంచాయతీలో నిధులు లేక ఉన్న నిధులతో కానీ, సొంత డబ్బులతో కానీ పని చేయిస్తే బిల్లులు రాక అభివృద్ధి కుంటు పడుతుంది. గ్రామంలో ఎక్కడ చూసినా వీధి లైట్లు, బ్లీచింగ్ లేక గ్రామస్థులు ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పుడు ఏ పని చేపించాలన్న సర్పంచ్ స్థానంలో ఉన్న ప్రత్యేక అధికారికి తెలియజేయాల్సి ఉంది. వెంటనే గ్రామ పంచాయతీలో అత్యవసర సేవలు కొనసాగేలా వెంటనే ప్రత్యేక అధికారిని నియమించి, టేకులపల్లి గ్రామ పంచాయతీని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారని ఆయన అన్నారు

# శివలెంక అశ్విని కుమార్ పుట్టినరోజు వేడుకలు

### ఆశీస్సులు అందజేసిన పలువురు



**పాల్వంచ టౌన్ మే 19 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం లో వెలిసియున్న శ్రీ లలిత కామేశ్వర స్వామి శివాలయం ధర్మకర్త శివలెంక అశ్విని కుమార్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఆలయంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ ఆశీర్వచనం అందించారు.స్వామి వారి ఆశీస్సులతో మరింత అభివృద్ధి సాధించాలని దీవించారు. అశ్విని కుమార్ గత ముప్పై సంవత్సరాలుగా ఆలయాన్ని ధర్మకర్తల హెూదాలో దిగ్విజయంగా నడిపిస్తున్నారు. శివాలయంతో పాటుగా విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవ గ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారనే నమ్మకం, గతం ముప్పై సంవత్సరాల నుండి కొనసాగుతుంది.అందుకే ఆలయంలోని స్వామి వార్లకు, లలిత అమ్మవారికి బంగారు, వెండి ఆభరణాలతో విరివిగా కానుకలు సమర్పిస్తారు. ఆలయ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు, సంగ్లోత్ రంజిత్ లు ప్లాంటేషన్ మొక్కను అందించారు. భక్తులందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ సాయి, కుమార్, రవి, భక్తులు పాల్గొన్నారు

# కారేపల్లిలో ఘనంగా సుందరయ్య వర్ధంతి



**కారేపల్లి, నవభూమి ,మే19 :** నిరాడంభరతకు నిలువుదట్టం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని కారేపల్లిలోని భాగం రామనర్సయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు.సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఆయన బాటలో ప్రయనిస్తామని నూతన సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి దిశా నిర్దేశం చేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. చట్టసభలలో ప్రజల కోసం ఎలా పని చేయాలో నిరూపించి చూపిన నిరాంబర జీవి అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బాంచన్ దొర అన్న బక్కోడి చేత బందుకులు పట్టించి భూస్వాములు, రజాకార్లు, నిజాం సైన్యాన్ని పరిగెత్తించిన విప్లవ యోధుడు అని అన్నారు. భవిష్యత్తు తరాలకు మానవ, రాజకీయ విలువలను పోగేసిన విజ్ఞాన ఘని సుందరయ్య అని, ఆయన ఆశయ సాధన కోసం పాటుపడడమే పుచ్చలపల్లి సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తలారి దేవ ప్రకాష్, వైరా డివిజన్ కమిటీ సభ్యులు కొండబోయిన ఉమావతి, పార్టీ శాఖ కార్యదర్శి అన్నవరపు కృష్ణ, నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, లాలు, చల్లా మల్లమ్మ, శ్రీను, రాచర్ల రణధీర్, శ్రీకాంత్, మున్నా, కరపటి అరుణ పాల్గొన్నారు

## తెగిపడిన 33/ 11 కె.వి విద్యుత్ లైన్

### గమనించని రైతు

### ద్విచక్రవాహంతో సహ కాలిపోయిన దుర్ఘటన



**సత్తుపల్లి, నవభూమి, మే 19 :** ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో భారీగా ఈదురుగాలు వీచాయి. భారీ వర్షం కురిసింది ఈ కారణంగానే మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ లైన్ తీగ ఒకటి తెగి కింద పడింది. ఎప్పటిలాగే పొలంలో పనులకు వెళ్లిన ఒక రైతు తెగిపడిన విద్యుత్ లైన్ ను గమనించలేదు. ఆ వైర్ కు విద్యుత్ సరఫరా జరుగుతున్న కారణంగా ద్విచక్ర వాహనంపై వెళుతూ వైరుదాటగా ద్విచక్ర వాహనంతో సహా రైతు గుర్తుపట్టని రీతిలో కాలిపోయాడు. కొత్తూరు గ్రామానికి చెందిన పైడిమర్ల పెద్ద మురళిధర్ రెడ్డి( 59) సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంతో పొలంలోకి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. దీనిని గమనించిన కొందరు రైతులు విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేయగా సరఫరా నిలిపివేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు

## రామాలయం ప్రతిష్ఠ, బొడ్రాయి కార్యక్రమానికి టిఎన్ఆర్ ట్రస్ట్ లక్ష రూపాయలు విరాళం



**ములకలపల్లి మే 19 నవభూమి:** ములకలపల్లి మండలం పరిధిలో నర్సాపురం గ్రామంలో కోదండ రామాలయ ప్రతిష్ట, బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్ట ఈ నెల 29 నుడి 31 తారీకు వరకు జరిగే కార్యక్రమానికి తాండ్ర నారాయణరావు ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయలు విరాళం అందించడం జరిగింది. లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళం అందజేసిన వారిలో ట్రస్ట్ సభ్యులు నరటి ప్రసాద్, కోడుమూరు పుల్లారావు, డాక్టర్ గోపి, తాండ్ర బుచ్చిబాబు, ఇనుగంటి రాము, గోపాల్, పువ్వాలా లలితారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు టిఎన్ఆర్ ట్రస్ట్ వారికి మరియు ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో రామ భక్తి కమిటీ సభ్యులు ఎర్ర గొర్ల రామారావు, బజ్జూరి కృష్ణ, గుంట్రూ సాయిరాం, మరీదు నాగు, బజ్జూరి ఈశ్వర్ మరియు పామర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ములకలపల్లి నూతన తహసీల్దార్‌గా భూక్య గన్యా



**ములకలపల్లి మే 19 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13 మంది తాసీల్దార్ లు బదిలీ కావడం జరిగింది. బదిలీలో భాగంగా ములకలపల్లి మండల తాసీల్దార్ గా గన్యా నాయక్ నూతన తహసిల్దార్ గా విధులు స్వీకరించడం జరిగింది.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి

### ■ కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం సంబంధిత అధికారులను ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు**

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో నివసిస్తున్న తోట భార్గవి తమ సర్వేనెంబర్ 114/4/3/2 లో 0.38 గుంటల పొలం తన తల్లి నుండి సంక్రమించినదని,సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉన్నదని,అయినప్పటికీ తన యొక్క సోదరులు పొలం సాగు చేసుకునేకుండా అడ్డుపడుతున్నారని కావున తగున చర్యలు తీసుకోవాల్సిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం శంద్రుగొండ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు..

పినపాక మండలం కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చోప్పాలా,నర్సాపురం గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని కావున చోప్పాల నుండి నరసాపురం వరకు, నరసాపురం నుండి ఎస్సీ కాలనీ పెద్దవాగు వరకు బీటీ రోడ్డు నిర్మించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీరాజ్ ఈ ఈ కి ఎండార్స్ చేయడం చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన నోముల లక్ష్మి మాది నిరుపేద కుటుంబమని 2024 సంవత్సరంలో సంభవించిన గోదావరి భారీ వరదల కారణంగా మా ఇంటి నిర్మాణం పూర్తిగా కొట్టుకపోయినదని ప్రభుత్వం వారు నష్టపరిహారం కూడా అందించినారని అప్పటినుండి తాత్కాలికంగా రేకుల షెడ్డు వేసుకొని జీవనం సాగిస్తున్నామని మళ్లీ వరదలు వచ్చినప్పుడు ఆ గుడిసె కూడా పూర్తిగా కొట్టుకుపోయి నిరాశ్రయులైనమని మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయవలసిందిగా కోరుతూ చేసిన దరఖాస్తు ని పరిశీలించి తగు చర్యల నిమిత్తం అశ్వాపురం ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు...

లక్ష్మీదేవి పల్లి మండలం బోరింగ్ తండా గ్రామంలో నివసిస్తున్న సునావత్ జగన్ మోహన్ దాస్ తాను కిరాణా షాప్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నానని, రోడ్డు విస్తరణలో భాగంగా తన యొక్క కిరాణా దుకాణం పూర్తిగా కోల్పోతున్నానని, తన జీవన ఆధారం కోల్పోతున్నానని కావున తనకు తగిన న్యాయం చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం అదనపు కలెక్టర్ కు ఎండార్స్ చేశారు.

బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీకి చెందిన జివాజి రమాదేవి గత 20 సంవత్సరాలుగా మొరంపల్లి బంజర గ్రామపంచాయతీలో నివసిస్తున్నానని తనకు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని మూడు సెంట్లు కొంత ఖాళీ స్థలం ఉన్నదని ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు పెట్టుకున్నప్పుడు రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు అర్హుల జాబితాలో నా పేరు ఉందని కానీ మూడో విడతలో ఇల్లు మంజూరు చేస్తామని అంటున్నారని ఎంక్వయిరీ చేసి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం బూర్గంపాడు ఎంపీడీవోకు ఎండార్స్ చేశారు

# న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం





**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి ఆదివారం అకాల మరణం పొందారని, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘ ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పి. వసంత్ మాట్లాడుతూ రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్పూర్తిగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ బార్ తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అలాగే బార్ ఉపాధ్యక్షులు జే. గోపికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, న్యాయశాఖ ఉద్యోగులు రామ శెట్టి రమేష్, లగడపాటి సురేష్, నిమ్మల మల్లికార్జున, దీకొండ రవికుమార్ మరియు కోర్టు సిబ్బంది నరేష్, ప్రమీల, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు. అంతిమంగా, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సభలోని ప్రతి ఒక్కరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# చందానగర్ తపాలా కార్యాలయాన్ని మార్చాలి

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి మే 19:** చందానగర్ తపాలా కార్యాలయాన్ని వినియోగదారులకు అనుకూలంగా మరో చోటికి మార్చాలని టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి కోరారు. చందానగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షుడు గొల్లపల్లి రామిరెడ్డి తో కలిసి డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ అధికారి బి.అరుముగంకు వినతిపత్రం అందజేశారు. చందానగర్ పోస్ట్ ఆఫీసుకు సంబంధించిన సమస్యలు, వినియోగదారుల ఇబ్బందులను వివరించారు. ఈ నెల 15వ తేదీన శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి చందానగర్ పోస్ట్ ఆఫీసును సందర్శించిన సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్



రెడ్డికి వివరించారు. చందానగర్ తపాల కార్యాలయానికి సంబంధించిన సమస్యలను వివరిస్తూ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాసిన లేఖను డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ అధికారి బి.అరుముగంను సోమవారం కలిసి అందచేశారు.

## వీఆర్ఏ కుటుంబానికి గౌసుద్దీన్ సాయం



**కారేపల్లి,నవభూమి, మే 19:** సింగరేణి మండల కేంద్రాని కి చెందిన వీఆర్ఏ వేమూరి వెంకన్న ఇటివల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన గౌసుద్దీన్ కుటుంబానికిరూ.5వేల నగదు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి సానుభూతిని తెలిపారు. బాధితులకు అండగా ఉంటూ సాయం అందిస్తున్న గౌసుద్దీన్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఈకార్యక్రమంలో మణిగొండ నాగేశ్వరరావు, ఖలీలుల్లాఖాన్, చెవుల అనిల్‌కుమార్, నాగమణి, ఉదయ్, నరేష్, అబ్దుల్‌వాయిబ్, కాంతయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ ఏసిపి వెంకటేష్ బదిలీ

**ఖమ్మం, క్రైం, నవభూమి మే 19 :** జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్పెషల్ బ్రాంచ్ సెక్యూరిటీ విభాగంలో ఏసీపీగా పనిచేస్తున్న ఎన్ వెంకటేష్ బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం భారీగా డీఎస్పీలను బదిలీ చేస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. దీనిలో భాగంగా ఖమ్మం ఎస్ బి లో విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ ను వరంగల్ మామునూరు కు బదిలీ అయ్యారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏసిపి తిరుపతి హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి అటాచ్ చేయడంతో ఖాళీగా ఉన్న ఆస్థానంలో వెంకటేష్ కు పోస్టింగ్ ఇచ్చి భర్తీ చేశారు. కంభం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుదీర్ఘంగ కాలంగా వివిధ స్టేషన్ లలో విధులు నిర్వహించిన వెంకటేష్ శాంతిభద్రతల పరిరక్షణలో తనదైన శైలిలో గుర్తింపు తెచ్చుకున్నారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల మన్ననలు పొందారు

## జూలురుపాడు తహశీల్దార్‌గా తూమాటి శ్రీనివాస్




**జూలురుపాడు, మే 19 (నవభూమి ప్రతినిధి)–** మండల నూతన తహశీల్దార్ గా తూమాటి శ్రీనివాస్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఎన్నికల విధుల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లు దాదాపు 18 నెలల తర్వాత తిరిగి సొంత జిల్లాకు పంపే ప్రక్రియలో భాగంగా భద్రాచలం మండలం నుంచి ఆయన వచ్చారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన తాహశీల్దార్ స్వాతి బిందు భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ లో ఎల్ ఆర్ విభాగానికి బదిలీ అయ్యారు

## ఘనంగా టెంపుల్ ఆఫ్ కూచిపూడి నాట్య వేదిక వారి అవార్డ్స్ కార్యక్రమం

**ఖైరతాబాద్ మే 19( నవభూమి ప్రతినిధి )–** టెంపుల్ ఆఫ్ కూచిపూడి నాట్య వేదిక వారి అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగాయి ముఖ్య అతిథిగా నారోజు మోహన్ డైరక్టర్ ఆఫ్ స్వర్ణ భారతి కాలనిలయం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు నందు ఘనంగా జరిగాయి గురు శ్రీనయ (ఎం పి ఎ ) డైరక్టర్ ఆఫ్ టెంపుల్ ఆఫ్ కూచిపూడి పాల్గొన్నారు ఈ సందర్బంగా బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డ్స్ విన్నర్స్ కు ప్రదానం చేశారు అవార్డు గ్రహీతలు సైనిక, ఎం ఎన్ విశ్వ. నిహిర, మిర్యాల నరేష్ బెనీ , ఆధ్య, భాగీరథి. తండ్రి ఉదయ్ కిరణ్, వై సాయి మాధురి తండ్రి డి గణేష్ , ఆర్ పనిక నాయుడు ,షిగివ్య, తండ్రి శివ శంకర్ ,కొండపాల సముఖ్య,కమల చిహెచ్ ఆధ్య ,రెడ్డి తండ్రి సుధ రెడ్డి ,గుంజన్ స్వరూప్ ,తండ్రి శక్తి స్వరూప తదితరులు పాల్గొన్నా వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు

# సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

- యువత రాజకీయాల్లోకి రావాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని





**ఖమ్మం రూరల్, నవభూమి, మే 19:** మార్క్సిస్టు యోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పనిచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా మండలంలోని ఏదులాపురం, కాచిరాజు గూడెం, గుదిమళ్ల, తెల్దారుపల్లి, మద్దులపల్లి, పొన్నెకల్లు, తల్లంపాడు, ఎం.వెంకటాయపాలెం, ఆరెంపుల గ్రామాల్లో సుందరయ్య వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో పోతినేని మాట్లాడుతూ...ఉన్నత కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడు సుందరయ్య అని అన్నారు. సుందరయ్య చనిపోయి 40 సవత్సరాలైనా నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని, సుందరయ్య లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని కుల, మత రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ, సీపీఎం సీనియర్ నాయకులు మామిండ్ల సంజీవరెడ్డి, సిద్దినేని కోటయ్య, బత్తినేని వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు నండ్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, మండల నాయకులు పీ.మోహన్ రావు, పీ.సంగయ్య, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, తోట పెద్ద వెంకట రెడ్డి, వై.ప్రసాద్ రావు, పొన్నం వెంకటరమణ, పల్లె శ్రీనివాసరావు, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతీ, వరగాని మోహన్ రావు, కోటి శ్రీనివాస్, పెంట్యాల నాగేశ్వరరావు,అద్దంకి తిరుమలయ్య, పొన్నం మురళి, భాస్కరరావు, మడిపల్లి వెంకన్న, రాజశేఖర్, గాయత్రీ,యండపల్లి వెంకటరామయ్య, సీతారాం రెడ్డి, మద్ది వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

### వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం



**కొత్తగూడెం మే 19 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎంవిఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎంవిఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ బైపాస్ రోడ్డులో బండారి రాజిరెడ్డి విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్ –నవభూమి:** మేడ్చల్ నియోజకవర్గం నుండి విభజన తరువాత ఉప్పల్ నియోజకవర్గం మొట్టమొదటి శాసనసభ్యులు దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి రామంతపూర్ బైపాస్ రోడ్డు ఉప్పల్ మెట్రో స్టేషన్ నుండి అలీకేఫ్ వరకు రాజి రెడ్డి చొరవతో రోడ్డు అభివృద్ధి జరిగింది

## హాస్పిటల్‌కు ఇన్వెర్టర్ బహుకరించిన పూర్ణచంద్ర రెడ్డి




**ఎర్రుపాలెం, నవభూమి,మే 19 :** మండలం లోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి మండల కాంగ్రెస్ నాయకుడు కేపిఆర్ అధినేత యరమల పూర్ణచంద్రా రెడ్డి 80 వేల రూపాయిల విలువగల ఇన్వెర్టర్లు, బ్యాటరీలు సోమవారం భద్రా చలం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ కుఅందించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ పూర్ణ చంద్రారెడ్డి హాస్పటల్కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కరెంటు లేకపోయినా ఇన్వెర్టర్ సహాయంతో వైద్య సేవలు అందించే విధంగా మంచి నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. పూర్ణచంద్రారెడ్డి అందరికీ ఆదర్శ ప్రాయుడని, తాను సంపాదించిన దానిలో కొంతభాగం సమాజసేవకు విని యోగించడంఅతని ధాత్రువానికి నిదర్శ నమని అన్నారు. పూర్ణచంద్ర రెడ్డి మండల ప్రజలకు మరిన్ని సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని కొనియాడారు. అనంతరం పూర్ణచంద్రారెడ్డిని హాస్పటల్ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రంజిత్, కార్తీక్, లక్ష్మిలోహిత, అశ్విని సిహెచ్ఓ కాంతమ్మ, స్టాఫ్ నర్సులు రోజా, నూర్జహాన్, నసీమా, పీహెచ్ఎన్ పద్మావతి,సూపర్ వైజర్లు వేణుగోపాల్, లతాశ్రీ,హెల్త్ అసిస్టెంట్స్,ఎంఎల్ హెచ్పి లు, ఏఎన్ఎం లు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార శాఖ కమిషనర్లుగా బీసీలు అర్హులు కారా ?

**ఎల్బీనగర్ నవభూమి 19 మే –** సమాచార శాఖ కమిషనర్లుగా నియమించిన అభ్యర్థులను పునః పరిశీలించాలని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన సమాచార శాఖ కమిషనర్ లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు కోట్ల వాసుదేవ్ ఆరోపించారు